# ఎంఎస్ఎంఈ హ్యాకథాన్ స్క్రీనింగ్ పోటీలో 219 వినూత్న ఆలోచనలు

- 40 ఉత్తమ ప్రాజెక్టుల ఎంపిక
- కేంద్ర పరిశీలనకు ప్రతిపాదనలు



జేఎన్‌టీయూ హెచ్‌లో నిర్వహించిన హ్యాకథాన్ పోటీల విజేతలతో నిర్వాహకులు

కేపీ హెచ్‌బీకాలనీ, ఆగస్టు 25 (ఆంధ్రప్రభ): విద్యార్థుల్లో నూతన ఆవిష్కరణలు, వ్యవస్థాపక నైపుణ్యాలను ప్రోత్సహించే లక్ష్యంతో జేఎన్‌టీయూహెచ్ యూసీఈఎస్‌టీహెచ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెస్ఎంఈ ఐడియా హ్యాకథాన్ 6.0 స్క్రీనింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎ. జయలక్ష్మి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వి. నరసింహారెడ్డి, ప్రొఫెసర్లు డాక్టర్ కె.హెచ్. ఫణిశ్రీ, డాక్టర్ కె. నాగసుజాత ప్రారంభించారు. ఆటోమోటివ్ (22), ఇంధన సామర్థ్యం (15), ఇండస్ట్రీ 4.0-5.0 (46), పునరుత్పాదక ఇంధనం (25), రోబోటిక్స్-ఆటోమేషన్ (42), ఫ్రాంటియర్ టెక్నాలజీస్ (69) తదితర ఆరు విభాగాల్లో విద్యార్థుల నుంచి మొత్తం 219 ఆలోచనలు అందాయి. పరిశ్రమల నిపుణులు ప్రసాద్ అనుముల, ఎస్.మౌనిక, మురళీధర్, చైతన్య ఎల్లబోయిన, సాయినాథ్, విద్యావేత్తలు డాక్టర్ దత్తాత్రేయ, డాక్టర్ ఎం. చక్రవర్తి, కలం వెంకట లక్ష్మి తులసి, డాక్టర్ శ్రీకాంత్ చెర్లపల్లి వీటిని నిశితంగా మూల్యాంకనం చేశారు. వీటిలో ఉత్తమ ప్రమాణాలు కనబరిచిన 40 ఆవిష్కరణలను షార్ట్‌లిస్ట్ చేసి, కేంద్ర ఎమ్మెస్ఎంఈ ఇన్నోవేటివ్ స్కీమ్ కింద తదుపరి పరిశీలన కోసం న్యూఢిల్లీలోని మంత్రిత్వ శాఖకు పంపినట్లు నిర్వాహకులు తెలిపారు.

# జేఎన్‌టీయూలో 'ఐడియా హ్యాకథాన్ 6.0 స్క్రీనింగ్'



హ్యాకథాన్ స్క్రీనింగ్‌లో పాల్గొన్న విద్యార్థులతో వర్సిటీ ఉన్నతాధికారులు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 25(ఆంధ్ర జ్యోతి): జేఎన్‌టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో ఎంఎస్ఎంఈ ఐడియా హ్యాకథాన్ 6.0 కోసం ఐడియా స్క్రీనింగ్, ఎవాల్యుయేషన్ ఈవెంట్ నిర్వహించారు. ఎంటర్ ప్రెన్యూర్ డెవలప్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని వర్సిటీ రిజిస్ట్రార్ జయలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థుల వర్తమాన ఆవిష్కరణల్లో సృజనాత్మకత, వ్యవస్థాపకతను పెంపొందించడానికి ఎంఎస్ఎంఈ ఐడియా హ్యాకథాన్ మంచి వేదిక అవుతుందన్నారు. ఈడీసీ సెల్ కో-ఆర్డినేటర్ నాగ సుజాత మాట్లాడుతూ.. వివిధ ఇంజనీరింగ్ బ్రాంచ్‌లకు చెందిన విద్యార్థి బృందాల నుంచి మొత్తం 219 ఆలోచనలు అందాయన్నారు. వీటిలో ఆటోమోటివ్ టెక్నాలజీకి సంబంధించి 22, ఇంధన సామర్థ్యం 15, ఇండస్ట్రీ 4.0, 5.0ల నుంచి 46, రెన్యువబుల్ ఎనర్జీ నుంచి 25, రోబోటిక్స్-ఆటోమేషన్‌లో 42, ఫ్రంటియర్ టెక్నాలజీ నుంచి 69 ఐడియాలు వచ్చినట్లు తెలిపారు. ఆశాజనకమైన ఆలోచనలను మూల్యాంకనం చేసి, షార్ట్‌లిస్ట్ చేయడానికి ఈ స్క్రీనింగ్ ఉపయోగపడిందన్నారు. మూల్యాంకన ప్రక్రియ అనంతరం, 40 ఆశాజనకమైన ఆలోచనలను న్యూఢిల్లీలోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ(ఎంఎస్ఎంఈ)కి పంపుతామన్నారు. స్క్రీనింగ్ ప్యానెల్‌లో రిస్క్ గార్డ్ ఎంటర్ ప్రైజ్ సొల్యూషన్స్ వ్యవస్థాపకుడు ప్రసాద్ అనుముల, రోబోటెక్ ఎల్ఎల్‌పీ డైరెక్టర్ మౌనిక, సింప్లీ, జేబీటీహెచ్ హోల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ మురళీధర్, పీజీఎస్ ఎన్ సాఫ్ట్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ సీటీఓ చైతన్య ఎల్లబోయిన, వాల్కొంటెక్ ఎంబెడెడ్ ఐటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ సాయినాథ్, అపోలో కంప్యూటింగ్ లాబొరేటరీస్ జీఎం శ్రీకాంత్‌చెర్లపల్లి తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి పాల్గొన్నారు.



# జేఎన్‌టీయూ హెచ్‌లో ఐడియా హ్యాకథాన్



కార్యక్రమంలో పాల్గొన్న రిజిస్ట్రార్ జయలక్ష్మి

బాలానగర్: విద్యార్థులు వర్ధమాన ఆవిష్కర్తల్లో నూతనత్వం సృజనాత్మకతను పెంపొందించేందుకు ఎంఎస్ఎంఈ ఐడియా హ్యాకథాన్ 6.0 దోహదపడుతుందని వర్సిటీ రిజిస్ట్రార్ జయలక్ష్మి అన్నారు. మంగళవారం వర్సిటీలో ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఐడియా హ్యాకథాన్‌లోని ఆలోచనలను స్క్రీనింగ్ చేశారు. 40 ఆశాజనకమైన ఆలోచనలను షార్ట్ లిస్ట్ చేసి న్యూఢిల్లీలోని ఎంఎంస్ఎంఈ మంత్రిత్వ శాఖకు పంపించారు. కార్యక్రమంలో పలు రంగాలకు చెందిన నిపుణులు పాల్గొన్నారు.